# భారత్-పసిఫిక్ ద్వీపాల స్థిరమైన అభివృద్ధి సమావేశపు ప్రారంభం

మే 25, 2017

భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రాలయం నిర్వహిస్తున్న భారత్-పసిఫిక్ ద్వీపాల స్థిరమైన అభివృద్ధి సమావేశాన్ని ఈ రోజు ఫిజి యాక్టింగ్ ప్రధాన మంత్రి Mr అయ్యాజ్ సాయేద్-ఖైయుమ్ ప్రారంభించారు.

తన సందేశంలో, భారత ప్రధాన మంత్రి Mr నరేంద్ర మోది ఈ ప్రాంతం ఎదుర్కొంటున్న సవాళ్ళ పరిష్కారాల పై మరియు లభ్యమవుతున్న అవకాశాలపై ఈ సమావేశం మెరుగైన అవగాహన తీసుకురాగలదని ఆశాభావం వ్యక్తం చేసారు.

14 పసిఫిక్ ద్వీప దేశాలనుండి వచ్చిన ఉన్నత స్థాయి డెలిగేషన్లను స్వాగతిస్తూ, స్థిరమైన ప్రపంచాన్ని తయారు చేయటంలో గట్టి చర్యలు తీసుకునేందుకు పసిఫిక్ ద్వీప దేశాలతో తమ భాగస్వామ్యాన్ని మరింత బలపరచి ముందుకు తీసుకు వెళ్లటంలో భారత్ యొక్క నిబద్ధతను విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ (డా.) V. K. సింగ్ పునరుద్ఘాటించారు. జ్ఞానాన్ని పంచుకోవటం, సాంకేతిక పరిజ్ఞానాన్ని పంచుకోవటం, ప్రకృతి విపత్తుల తీవ్ర ప్రభావాన్ని తగ్గించేందుకు సామర్ధ్య నిర్మాణం మరియు మానవ మరియు ఆర్ధిక నష్టాన్ని తగ్గించేందుకు అందరు చేతులు కలపవలసిన అవసరాన్ని మంత్రివర్యులు నొక్కి చెప్పారు.

సమావేశానికి ఆతిధ్యమిస్తున్న విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి జనరల్ (డా.) V. K. సింగ్ నవంబర్ 2017 లో జరగనున్న COP-23 ప్రెసిడెన్సీ కొరకు ఫిజి ట్రస్ట్ ఫండ్ కు భారత్ US$ 1 మిలియన్ అందిస్తుందని ప్రకటించారు.

సమావేశములో మాట్లాడుతు, రిపబ్లిక్ ఆఫ్ ఫిజి అటార్నీ జనరల్ మరియు ఆర్ధిక, జాతీయ సంస్థలు, సివిల్ సర్విస్ మరియు కమ్యూనికేషన్ మంత్రి Mr. అయ్యాజ్ సాయేద్-

ఖైయుమ్ COP-23 అధ్యక్ష పదవికై ఫిజి కి భారత్ అందించిన నగదు సహాయనికై మరియు మద్దతుకు భారత ప్రభుత్వానికి తమ కృతజ్ఞత తెలియచేసారు. 2014 లో FIPIC ఏర్పాటు ఫలితంగా భారత్ మరియు పసిఫిక్ ద్వీప దేశాల మధ్య దగ్గరి బంధాలు పెరిగాయని మరియు ప్రజలకు తమ జీవితాలు మెరుగుపరచుకోవడానికి అవకాశం దొరికిందని ఆయన నిర్ధారించి చెప్పారు.

ఈ సమావేశము ఫోరం ఫర్ ఇండియా పసిఫిక్ ఐలాండ్స్ కోపరేషన్ (FIPIC) ఫ్రేమ్ వర్క్ క్రింద ద ఎనర్జి అండ్ రిసోర్సస్ ఇనిస్టిట్యూట్ (TERI) తన ముఖ్య నాలెడ్జ్ భాగస్వామిగా జరుగుతున్నది. ఈ సమావేశానికి ఇతర భాగస్వాములు నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటి (NDMA), పర్యావరణం, అడవులు మరియు వాతవరణ మార్పు మంత్రాలయం, ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ చాంబర్స్ ఆఫ్ కామర్స్ & ఇండస్ట్రి (FICCI), కన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రి (CII) మరియు పసిఫిక్ అయిలాండ్స్ డెవలప్మెంట్ ఫోరం (PIDF).

రెండు రోజుల కార్యక్రమములో, బ్ల్యూ ఆర్థిక వ్యవస్థ, వాతావరణ మార్పు కు అనువర్తన చెందేందుకు మరియు దాని వలన వచ్చే సమస్యలను తగ్గించేందుకు, విపత్తు ఎదుర్కొనే తయారీ, ఆరోగ్యం, అంతర్జాతీయ సోలార్ అల్లియన్స్ మరియు నేషనల్లీ డిటర్మిండ్ కంట్రిబుషన్స్ (NDC) అమలు కై ఆచరణాత్మక పరిష్కారాలు వంటి అంశాలపై సమావేశము దృష్టి పెడుతుంది. జ్ఞానం మరియు అనుభవం పంచుకోవటానికి, ఇంకా పాల్గొంటున్న అన్నీ దేశాల ప్రయోజనం కొరకు పబ్లిక్-ప్రైవేట్ భాగస్వామ్యాలను మరియు సహకారాన్ని మొదలు పెట్టేందుకు ఈ సమావేశము అవకాశం కల్పిస్తుంది. ప్లెనరీ సేషన్లు మరియు శీర్షికలతో కూడిన చర్చల ద్వారా, ఈ సమావేశం కొత్త ఆలోచనలను ప్రోత్సహిస్తుంది మరియు లబ్ధి చెందే దేశాలకు చర్చలకు సంబంధించిన అధికార ప్రక్రియ ను వివరిస్తుంది.

పసిఫిక్ ద్వీప దేశాలతో భారత్ వాతావరణ మార్పు తో సహా అనేక అంశాలపై చర్చలో వుంది. పసిఫిక్ ద్వీప దేశాలతో భారత్ యొక్క సంబంధాలను బలపరచేందుకు నవంబర్ 2014 లో FIPIC స్థాపించబడింది. ప్రభుత్వాధినేతల స్థాయిలో మొదటి FIPIC శిఖరాగ్ర

సమావేశం సువా ఫిజి లో జరగగా, FIPIC-II శిఖరాగ్ర సమావేశం ఆగష్టు 2015 లో జైపూర్, భారత్ లో చోటుచేసుకుంది.

సమావేశం సైడ్ లైన్స్లో, విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి, ఫిజి అధ్యక్షుడు మేజర్ జనరల్ (రిటైర్డ్) జియోజీ కొనుశీ కొంరొటే, ఫిజియన్ పార్లమెంట్ స్పీకర్, డా. జీకో లువేణి, నౌరు అధ్యక్షుడు Mr. బారోన్ వాక, నియోయి ప్రీమియర్ Mr తోకే తోఫుకీయ తలగి, ఫిజి యాక్టింగ్ ప్రధాన మంత్రి మరియు అటార్నీ జనరల్ Mr. అయ్యాజ్ సాయేద్-ఖయ్యుమ్, ఫిజి రక్షణ మంత్రి రతు ఇనోకే కుబుయదోల, తువాలు ఉప ప్రధాన మంత్రి Mr. మాటియా తోయఫా, సమోవా ఉప ప్రధాన మంత్రి Ms. ఫియమే నఓమి మతాఫ, కుక్ ఐలాండ్స్ ఆర్ధిక మంత్రి Mr. మార్క్ బ్రౌన్ మరియు కిరిబాటి పార్లమెంట్ సభ్యుడు Mr. తెకెన తిరోయ తో సమావేశాలు జరిపి ద్వైపాక్షిక బంధాలపై చర్చించారు.

విస్తృత రంగాలలో సహకారాన్ని బలోపేతం చేసేందుకు భారత్ పసిఫిక్ ద్వీప దేశాలతో పలు మెమొరాండ ఆఫ్ అండర్స్టాండింగ్ పై సంతకాలు చేసింది. వీటిలో సెంటర్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ ఇన్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజి (CEIT) ఏర్పాటు పై ఫిజి, కుక్ ఐలాండ్స్, నౌరు, సమోవా మరియు నియోయి లతో చేసిన MOUలు ఉన్నాయి. భారత్ మరియు ఫిజి లు 'యువజన అభివృద్ధి లో సహకారం', 'బ్రాడ్కాస్టింగ్ సంస్థల మధ్య సహకారం' మరియు 'పునరుత్పాదక శక్తి రంగములో సహకారం' పై మూడు MOU లు సంతకాలు చేశారు. భారత ప్రసార్ భారతి వారు పసిఫిక్ ద్వీప దేశాలలో ప్రసారం చేసేందుకు భారత్ పై కార్యక్రమాలను వారికి కానుకగా ఇచ్చారు.

సువ

మే 25, 2017